నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,20 మార్చి 2024



## డెంటల్ కళాశాలలో ఘనంగా పునీత జోసఫ్ పండుగ




**పెదవేగి,మేజర్‌న్యూస్ :**సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాలలో మంగళవారం కళాశాల పేరు పండుగ అయిన పునీత జోసెఫ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఏలూరు పీఠాధిపతులు మోస్ట్ రెవ.బిషప్ జయరావు పొలిమెర కళాశాలలో దివ్యబలి పూజ సమర్పించారు.

ఈ కార్యక్రమము కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ఫాదర్ జి మోజెస్ ఆధ్వర్యంలో జరిగినది దివ్య బలి పూజలో ఏలూరు పీఠం నుంచి పలువురు గురువులచే దివ్యబలిపూజ సమర్పించారు . సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ పి. జాకబ్, కోశాధికారి ఫాదర్ బిరాజు,అమలోద్భవి మాత విచారణ కర్తలు ఫాదర్ ఐ.మైఖల్, దంత కళాశాలఅడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఎల్.ఫెలిక్స్, ఫాదర్ ధర్మరాజు, పలువురు గురువులచే దివ్యబలి పూజ నిర్వహించారు.తనంతరం దంత కళాశాల మొదటి సంవత్సర విద్యార్థులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరుపుకున్నారు.మొదటి సంవత్సర చదువుతున్న విద్యార్థులు కళాశాల విద్యార్థులు అందరితోనూ పరిచయాలు చేసుకుంటూ వారి వివరాలను తెలియపరుచుకున్నారు.అనంతరం బెస్ట్ ఫ్రెషర్స్ పురుషుల కు ,మహిళకు అవార్డ్స్ పంపిణీ చేశారు.అనంతరం కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమలో కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మరింత పటిష్టంగా
# ఎన్నికల నియమావళి

**- ఫ్లైయింగ్ స్వాడ్,ఎంసిసి బృందాలు విస్తృతంగా పర్యటించాలి**
**- సి విజల్ ద్వారా అందే ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిష్పక్షపాతంగా మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రిటర్నింగ్అధికారులను, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులోజెసి బి.లావణ్య వేణితో కలిసి ఎన్నికల అధికారులు,సిబ్బందితో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమావేశంనిర్వహించారు.ఈ సమావేశం లో కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఎక్కడా ఉల్లంఘనలకు ఎక్కాడా తావులేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. వివిధ ప్రచార మాధ్యమాల్లో వచ్చే ప్రతికూలవార్తలపై స్పందిస్తూ24గంటల్లో వాటిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సంబందిత అధికారులకు స్పష్టంచేశారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదలైన సందర్భంగా ఏలూరు జిల్లాలో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన 8 చెక్ పోస్టుల్లో 3 షిఫ్టుల ద్వారా సిబ్బంది పర్యవేక్షిస్తారని అన్నారు.దీనికి సంబంధించిన సిసి కెమేరాలను చెక్ పోస్టులలో అమర్చి టెలికాస్ట్ ద్వారా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటిడిఏ పివో ఎం.సూర్యతేజ, ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ, డిఆర్ఓ డి.పుష్పమణి, ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్.ఎస్.కె.ఖాజావలీ, యం.ముక్కంటి,కె.అద్దయ్య, వై.భవాని శంకరీ,కె.భాస్కర్, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి టి.శ్రీనివాస్ విశ్వనాథ్,నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వరరావు హాజరయ్యారు.

### జగన్ పాలనలోనే
# నాయి బ్రాహ్మణులకు గౌరవం



**-మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడి**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే నాయి బ్రాహ్మణులకు గౌరవం దక్కిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,దేవదాయ ధర్మదాయశాఖమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. తెలుగుదేశం హయాంలో చంద్రబాబు నాయుడు నాయి బ్రాహ్మణులను అత్యంత అవమానకరంగా కించపరిచాడని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం నాయి బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని గుర్తించి సముచిత స్థానం కల్పించారు.స్థానిక నాయి బ్రాహ్మణకళ్యాణ మండపంలో మంగళవారం తాడేపల్లిగూడెం నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొట్టు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాదస్వరంతో భగవంతుడిని మేలుకొలిపే నాయి బ్రాహ్మణులకు తగిన గుర్తింపు ఇవ్వాలని తాను కోరగానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగీకారం ఇచ్చారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం తో సహా రాష్ట్రంలోని దేవాలయ ధర్మదాయ శాఖకు చెందిన అన్ని ఆలయాలలోనూ పాలకవర్గాలలో ఖచ్చితంగా ఒక సభ్యుడు నాయి బ్రాహ్మణుల నుంచి ఉండాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. మరొక ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు,టిటిడి బోర్డు మెంబర్ సిద్ధవటం యానాదయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంఘం తరఫున జగనన్నకు తోడుగా మేమంతా సిద్ధం అంటూ ప్రచార యాత్ర చేపట్టామన్నారు.

తాడేపల్లిగూడెం నుంచి దానికి శ్రీకారం చుట్టామని తెలుపుతూ ప్రచార పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండమల్ల పుల్లయ్య, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కార్పొరేషన్ డైరెక్టర్ మల్కాపురం కనకారావు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మున్నంగి కిరణ్ కుమార్, కార్పొరేషన్ డైరెక్టర్ పట్నాల గౌరీ గణపతి, తదితరులు ప్రసంగించారు.

### తాసిల్దార్ కార్యాలయంలోనే
## నామినేషన్ ప్రక్రియ జరగాలి

**- ఎమ్మెల్యే నిమ్మల**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**పాలకొల్లు నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నామినేషన్‌ప్రక్రియ పాలకొల్లు తాసిల్దార్ కార్యాలయంలోనే జరిగితే అన్ని విధాలా బాగుంటుందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి ఆయన వెళ్లి రిటర్నింగ్ అధికారిని కలిశారు.ఎన్నికలకోడ్‌కు సంబంధించి పలు అంశాలను తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ ఎన్నికలకోడ్‌కి సంబంధించి టిడిపి జనసేన బిజెపి కూటమి పార్టీల అభిమానంతో కొందరు తమ సొంత ఇళ్లకు కట్టిన ఫ్లెక్సీలను, బ్యానర్లను అనుమతి తీసుకునే ఏర్పాటు చేశామని, కొందరు అధికారులు అత్యుత్సాహంతో వైట్ వాన్ వేసి పాడుచేస్తూఇంటి రూపురేఖలను మార్చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఇళ్లదారుల అనుమతి ఉంటే ఏర్పాటు చేసుకోవచ్చని, అయితే ఖర్చు చూపించాల్సి ఉంటుందన్నారు.మరీముఖ్యంగాఎప్పటినుంచో ఎన్నికల నామినేషన్ల నిర్వహణ తాసిల్దార్ కార్యాలయంలో జరిగేదని, ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయంలోకి మార్పుచేయడం వలన ఎదురయ్యే ఇబ్బందులను రిటర్నింగ్ అధికారికి తెలియజేశాను అన్నారు. మున్సిపల్ కార్యాలయం ప్రధాన రహదారి వెంబడి ఉండడం వలన ఎన్నికల ప్రక్రియ జరిగే 20 రోజులు పాటు ఆ రహదారిని భారీ గేటులతో బంద్ చేసి దుకాణాలను సైతం మూసివేస్తారని దీనివలన ప్రజలకు, వర్తకులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. దీనిపై రిటర్నింగ్ అధికారికి పాలకొల్లు ఛాంబర్ వినతి పత్రం ఇచ్చిందని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరిస్తామని, అధికారులు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగేలా చూడాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు జీవి రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ ఎక్జిక్యూటివ్ మెంబర్ బొంతు తిరుమలరావు,జిల్లా అధికార ప్రతినిధి బందెల భాస్కరరావు, జనసేన జిల్లా ప్రచార్స్ కమిటీ కో ఆర్డినేటర్ తులా రామలింగేశ్వరరావు,బీజేపీ పట్టణ అధ్యక్షులు జక్కంపూడి లక్ష్మి నరసింహ నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరచాలి

**కమిషనర్ వెంకటేశ్వర రావు**



**నరసాపురం, మేజర్‌న్యూస్ :**పట్టణములోని 31వ వార్డుల యందు శానిటేషన్ ను మెరుగు పరచుటకు శానిటరీ ఇన్స్పెక్టర్-1, 2 కానిటరీ మస్త్రీలు,శానిటరీసిక్రెటరీలతోమున్సిపల్ కమిషనర్‌డాక్టర్‌కె వెంకటేశ్వరరావు సమీక్షసమావేశంనిర్వహించారు. మంగళవారం పురపాలక సంఘ కార్యాలయములో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో కమిషనర్‌మాట్లాడుతూపట్టణములోనిఅన్నీ డ్రైన్లలో షిల్ట్‌తొలగించిమురుగునీరుపారేవిధముగాచర్యలుతీసుకోవాల న్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం పుట గ్యాంగ్ వర్క్ నిర్వహించ వలసినదిగాను, దోమల నివారణకు తరచుగా పట్టణములోని అన్నీ వార్డుల యందు సాగింగ్,స్ప్రే యింగ్ చేయించవలసినదిగాను, తరచుగా విధులకు గైర్ హాజరు అగుచున్న పబ్లిక్ హెల్త్ వర్కర్లను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది అందరూ తప్పని సరిగా వారికి ఇచ్చిన అఫ్రూన్స్ దరించు విధముగా వారికీ సూదనలు చేయవలసినదిగా కమీషనర్ కోరారు.

## పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి

**- జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమాళిపై జిల్లాలోని వివిధ నియోజక వర్గాల ఆర్వోలు,మండల అధికారులు,టీమ్ లతో జిల్లా కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమాళి మరింత కఠినతరం అమలు చేయాలని, ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో భాగంగా అమలుపై సంబంధిత అధికారులు, పర్యవేక్షక బృందాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని దిశా,నిర్దేశం చేశారు. బహిరంగ ప్రదేశాలు,ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికలు కమీషన్ నిషేధించిన గోడలమీద వ్రాతల ప్రచారం, ఫోటోలు,బ్యానర్లు, కట్‌అవుట్లు వెంటనే తొలగించి సంబంధిత నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ప్రచురించిన కరపత్రాలు,ప్రచార సామాగ్రి, తదితర వాటిపై తప్పనిసరిగా ప్రింటింగు ప్రెస్ పేరు, ప్రతుల సంఖ్య ముద్రించి ఉండాలని లేనియెడల అటువంటి వాటిని గుర్తించి సంబంధిత ప్రింటర్స్ కు నోటీసులు జారీ చెయ్యాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింటు కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, ఎలక్షన్స్ సూపర్డెంటు సి.హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దార్లు యం.సన్యాసి రావు,యస్.వి.యస్. నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రచార,ప్రసార మాధ్యమాల్లోని
# పెయిడ్ ఆర్టికల్స్‌పై గట్టి నిఘా




**-ఎంసిఎంసి అనుమతి ఉంటేనే**
**అడ్వటైజ్ మెంట్లు మాత్రమే ప్రచురించాలి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రవర్తనా నియమావళికి ఎటువంటి ఉల్లంఘనలు జరగకుండా ఎన్నికల రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్,జిల్లా అదనపు ఎన్నికల అధికారి బి.లావణ్యవేణి కేబుల్ ఆపరేటర్‌లకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ప్రచార మాధ్యమాలు, కేబుల్ ఆపరేటర్లు అనుసరించాల్సిన విధి విధానలను వివరించేందుకు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ బి.లావణ్య వేణి మాట్లాడుతూప్రచారమాధ్యమాల్లో ప్రచురితము, ప్రసారమయ్యే పెయిడ్ ఆర్టికల్స్‌పై గట్టి నిఘా ఉంటుందని,ఈ విషయంలో ప్రచార మాధ్యమాల ప్రతినిధులు ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాల న్నారు.సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థుల రాజకీయ ప్రకటనలు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచార ప్రకటనలు పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని నియమించడం జరిగింద న్నారు. ప్రింట్ మీడియాలో పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజున ప్రచురించే ప్రకటనలకు ఎంసిఎంసి ద్వారా తప్పనిసరిగా అనుమతి తీసుకోవలసి ఉంటుందన్నారు.

వివాదాస్పద సమాచారాన్ని పూర్తిగా ధృవీకరించిన అనంతరమే ప్రసారం చేయాలనీ,రూమర్లు, అనధికార సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై సెక్షన్ -126 (1)బి ప్రజా ప్రాతినిధ్యచట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ హెచ్చరించారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎంతోపారదర్శకంగా నిర్వహించే విషయంలో మీడియా సహకరించాల జేసీ విజ్ఞప్తి చేశారు. సమావేశంలోస్పెషల్‌డిప్యూటీకలెక్టర్, యంసియంసి సభ్యులుకే.బాబ్జి,జిల్లా పౌరసంబంధాధికారిఆర్.వి.ఎస్. రామచంద్ర రావు, వి.మధుసూర్య ప్రకాష్,రెహ్మాన్ అలీఖాన్, జిల్లాలోని కేబుల్ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

### సమర్థవంతంగా కంట్రోల్ రూమ్
# అధికారులు,సిబ్బంది పనిచేయాలి



**-ఎన్నికల విధులు నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేదు**

**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేటు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లులతో జిల్లా కలెక్టర్ మంగళవారం సమావేశంనిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల నివేదికల సమర్పణ,సి.విజిల్, సువిదయాప్,కంట్రోల్ రూమ్ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. మోడల్ ప్రవర్తన నియమావళి, వ్యయ ఉల్లంఘలను,తదితర అంశాలు సి.విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుపై తక్షణం స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, జిల్లా గృహనిర్మాణశాఖ పిడి కానాల సంగీత్ మాధుర్,సంబంధిత జిల్లా అధికారులు, ఎలక్షన్ సూపర్డెంటు సి.హెచ్. దుర్గాప్రసాదు,ఎలక్షన్ డిప్యూటీ తశీల్దారు యం.సన్యాసి రావు, డిప్యూటీ తశీల్దార్లు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## అమ్మవారికి హారతి మంత్ర పుష్పం




**కైకలూరు,మేజర్‌న్యూస్ :** కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర ఉత్సవములు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నవి..సుధీర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు సమీప కోనేరులో స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని వేడి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోసం దేవాలయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు వంటలు చేసుకోవడానికి టెంట్ల ను ఏర్పాటు చేయడమే కాకుండా త్రాగునీరు మెడికల్ క్యాంపు ఇలా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలు 8వ. రోజుకి చేరుకున్నవి శ్రీజలదుర్గ అమ్మవారికి అభిషేకము నుతన వస్త్రాలంకరణ పెళ్ళి కుమార్తెను చేయడం అస్తమావరణ కలశ పూజ అస్తమావరనార్చన లలిత సహస్ర పుష్పములతో కుంకుమ పూజ కార్యక్రమం, పుష్పాలంకరణ ధూపసేవ బాలభోగము హారతి మంత్ర పుష్పము ఉచిత ప్రసాదం సాయంత్రం మరియు పంచహారతులు అందించారు.. అమ్మవార్లకు వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ,ఉచితప్రసాదం వితరణ చేసినవారు భుజబలపట్నం గ్రామానికిచెందినముదునూరి వెంకటశ్రీనివాస రాజువెంకటశ్రీనివాసరాజు, నాగజ్యోతికి ఆలయ అర్చకులు ప్రత్యేక దర్శనం ఏర్పాటు కల్పించి శేష వస్త్రములతో సత్కరించి ఆశీర్వాదం తదుపరి తిర్ధ ప్రసాదములు అంద చేశారు. మంగళవారం సాంస్కృతిక కార్యక్రమములో భాగంగాహరికథ కాలక్షేపం, ఘంటసాల గానసుద ప్రదర్శన జరుగుచున్నవి అని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావుప్రకటనలో తెలియజేశారు.

## భక్తి శ్రద్ధలతో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం

**-తపన ఫౌండేషన్ కార్యాలయంలో గారపాటి దంపతుల పూజలు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని తపన ఫౌండేషన్ కార్యాలయం లో మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. మొదట తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి,రేణుక దంపతుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణాన్ని కాటన్ పాడు,చిలబోయినపల్లి, మిదింద్రం పాలెం,సత్రంపాడు భజన మండలి చెందిన 108 మంది తరలివచ్చి భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణము నిర్వహించారు. భక్తుల హనుమాన్ చాలీసా సంకీర్తన గానంతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందూరు యాజ్ఞవల్క్య రాజాశ్రమము శ్రీ కృష చరణానందభారతిస్వామీ,చెన్ను శ్రీనివాసరావు, ఆంజనేయులు, కోడూరి లక్ష్మీనారాయణ,గుమ్మడి చైతన్య,ఎం కృష్ణారావు ,పంచకర్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## 31మంది10వ తరగతి విద్యార్థుల గైర్హాజర్



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :**పదో తరగతి పరీక్షలు రెండో రోజుప్రశాంతంగా కొనసాగాయి. మండలంలో మొత్తం 652 విద్యార్థులకు 4 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. ముదినేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 219 మంది, జూనియర్ కళాశాలలో 261 మంది, సహాయమాత స్కూల్లో 18 మంది, పెదగొన్నూరు జడ్పీ పాఠశాలలో 154 మంది విద్యార్థులకు గాను 621 మంది హాజరయ్యారు. 31 మంది గైర్హాజరయ్యారు. ఎస్ఐ డి. వెంకటకుమార్ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.

